# వక్ఫ్ బిల్లుని తిరస్కరిస్తున్నాం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: వక్ఫ్ (సవరణ) బిల్లుని ముస్లిం కమ్యూనిటీ తిరస్కరిస్తోందని ఎఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. సోమవారం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ బిల్లుని ముస్లిం కమ్యూనిటీ పూర్తి తిరస్కరించిందని అన్నారు. ఈ బిల్లు అమలుతో దేశం 1980, 1990ల్లోకి తీసుకువెళుతోందని అన్నారు.”నేను ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. మీరు ప్రస్తుత రూపంలో వక్ఫ్ చట్టాన్ని అమలు చేస్తే, అది ఆర్టికల్ 25,26 మరియు 14ను ఉల్లంఘించినట్లు అవుతుంది. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటుంది. ఇక ఏమీ మిగలవు. ఈ చర్య దేశంలో సామాజిక అస్థిరతకు దారితీస్తుంది. ఈ బిల్లుని ముస్లిం కమ్యూనిటీ తిరస్కరించింది. గర్వించదగిన భారతీయ ముస్లింగా నేను మసీదులో, దర్గాలో ఒక్క అంగుళం కూడా వదులు కోను.. అందుకు అనుమతించను” అని ఒవైసీ స్పష్టం చేశారు.


అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక



# ఈసీపై కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఆప్ చీఫ్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నిక సంఘంపైనా, ఢిల్లీ పోలీసులపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పోలీసులు, ఈసీ బిజెపికి మద్దతు ఇస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. బిజెపి నేతలు ఎన్నికల నిబంధనల్ని తుంగలో తొక్కి.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఓటర్లకు మద్యం, మనీ ఆశ చూపిస్తున్నారు. పైగా గూండాయిజం చేస్తున్నారు. బిజెపి నేతల ఆగడాలను ప్రశ్నించిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కేసు నమోదు చేశారు. బిజెపి నేతల ఆగడాల్ని ఆపేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు, ఎన్నికల సంఘం కేసులు నమోదు చేస్తోందని కేజ్రీవాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు.కాగా, బిజెపి నేత రమేష్ బిదూరి, ఆయన కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రక్రియను ఆటంకం కలిగిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను యధేచ్ఛగా వుల్లంఘిస్తున్నారు. ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ని ఉల్లంఘించిన సభ్యులపై ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఢిల్లీ సిఎం అతిషి ప్రశ్నించారు.


సంపుటి: 01 సంచిక : 135. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.05.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపింది : ప్రధాని మోడీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోడీ తన ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోడీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు.



“గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం.


కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి!

కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం.

గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం.

మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది%ౌ% మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులను ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది.మా పాలన బాగుండడం వల్లే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం” అని మోడీ వివరించారు.

# అసెంబ్లీలో కులగణన నివేదికను ప్రవేశపెట్టిన సీఎం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:సామాజిక, ఆర్థిక సర్వే, ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదికలపై చర్చే ప్రధాన అజెండాగా అసెంబ్లీ ఉయభ సభలు ఇవాళ సమావేశమయ్యాయి. కులగణన ఎస్సీ వర్గీకరణ అంశాలపై శాసనసభలో చర్చ జరుగుతున్నది. అసెంబ్లీలో కులగణన సర్వే నివేదికను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 మంది (17.34 శాతం) ఉన్నారు. బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది (46.25 శాతం) ఉన్నారు. ఎస్టీలు 37,05,929 మంది

(10.45 శాతం) ఉన్నారు. ముస్లిం మైనారిటీలు 44,57,012 మంది ( 12.56 శాతం) ఉన్నారు. ముస్లిం మైనారిటీల్లో బీసీలు 35,76,588 మంది (10.08 శాతం) ఉన్నారు. ముస్లిం మైనారిటీల్లో ఓసీలు 8,80,424 మంది (2.48 శాతం) ఉండగా.. ఓసీలు 56,01,539 మంది ( 15.79 శాతం) ఉన్నారని సీఎం వెల్లడించారు.

# భారతీయులను వెనక్కి పంపిన ట్రంప్

వాషింగ్టన్ :అమృత్ తెలంగాణ: అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అమెరికాలో చట్ట విరుద్ధంగా నివసించే వారిపై చాలా దూకుడుగా చర్యలు తీసుకుంటూ ఆగమేఘాల మీద వారిని వారి స్వదేశాలకు పంపుతున్నారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద స్థాయిలో ఈ బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ అపరేషన్‌లో భాగంగా మైగ్రేంట్లను వెనక్కి పంపించేందుకు మిలటరీ విమానాలను ఉపయోగిస్తున్నారు. ముందుగా మైగ్రేంట్లను సైనిక స్థావరాలకు తరలించి, అక్కడ నుండి వారిని వారి దేశాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకు గ్వాటెమాలా, పెరూ, హొండూరస్‌లకు మైగ్రేంట్లను తీసుకుని మిలటరీ విమానాలు వెళ్ళాయి. ఈ క్రమంలో తాజాగా మంగళవారం కొంతమంది




భారతీయులను తీసుకుని అమెరికా మిలటరీ విమానం బయలుదేరిందని సంబంధిత అధికారులు తెలిపారు. వీరిలో వీసా గడువు తీరినా కూడా అక్కడే వున్నవారు, లేదా సరైన పత్రాలు లేకుండా వెళ్ళినవారు వున్నారని భావిస్తున్నారు. ఆ విమానంలో 205మంది భారతీయులు వున్నట్లు తెలుస్తోంది. సి-17 యుఎస్ మిలటరీ విమానంలో వీరిని తరలిస్తున్నారని, 24గంటల్లో భారత్‌కు చేరుకుంటారని పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారి ఒకరు తెలిపారు.ఇలా అక్రమంగా అమెరికాలో నివసిస్తున్న వారిని వెనక్కి వారి దేశాలకు పంపడానికి మిలటరీ విమానాలు వాడుతుండడంతో ఇదొక ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారింది. గ్వాటెమాలాకు పంపడానికి ఒక్కో మైగ్రేంట్‌కు 4,675 డాలర్లు చొప్పున ఖర్చు అవుతోందని అమెరికా డేటా వెల్లడించింది.

# మహా కుంభమేళా తొక్కిసలాటపై గందరగోళం

న్యూఢిల్లీ బ్యూరో :అమృత్ తెలంగాణ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మూడో రోజు ప్రతిపక్షాల ఆందోళనలతో ఉభయ సభలు ప్రారంభమ య్యాయి. సోమవారం సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపిలు మహా కుంభమేళా విషాదంపై లోక్‌సభలో చర్చకు పట్టుబట్టారు. ప్రతిపక్ష సభ్యులు, ప్రశ్నోత్తరాలను సస్పెండ్ చేసి, గత నెల 29న ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే తొక్కిసలాటలో మరణించిన వారి పూర్తి జాబితాను విడుదల చేయాలని నినదించారు. అనంతరం సభ్యులు సభలోని వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూ నిరసనలు తెలిపారు. విపక్షాల ఆందోళనపై స్పీకర్ ఓంబిర్లా అసహనం వ్యక్తం చేశారు. ”ప్రజలు మిమ్మల్ని ఎంపిలుగా ఎన్నుకున్నది. నినాదాలు చేయడం, సభా కార్యకలాపాలకు భంగం కలిగించడం, బల్లలు పగలగొట్టేందుకా?” అని మండి పడ్డారు. అయినా ప్రతిపక్ష ఎంపిలు ‘తానాషాహీ నహీ చలేగీ’ అని నినాదాలతో హోరెత్తించారు. ప్రతిపక్ష ఎంపిలు ప్రశ్నలు లేవనెత్తడానికి కూడా స్పీకర్ అవకాశం ఇవ్వాలన్నారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష ఎంపిలకు మరోసారి విజ్ఞప్తి చేస్తూ ”దయచేసి ప్రశ్నోత్తరాల సమయానికి అంతరాయం కలిగించకండి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రతి ఎంపి తమ అభిప్రాయం చెప్పేందుకు అవకాశం ఇస్తాం’ అని అన్నారు. గందరగోళం మధ్యే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయం ముగిసింది. ప్రశ్నోత్తరలు ముగిసిన తరువాత కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎస్‌పి సహా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

రాజ్యసభ లోనూ..

రాజ్యసభలోనూ ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. సోమవారం ఇటీవల మరణించిన ఎంపిలకు నివాళులర్పిస్తూ రాజ్యసభ ప్రారంభమైంది. అయితే మహాకుంభ మేళ ఘటనపై ప్రతిపక్షాలు నినాదలు చేశాయి. గత పార్లమెంట్ సమావేశంలో కేంద్ర హొం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దృష్టి సారించి దేశవ్యాప్తంగా రాజ్యాంగం, బిఆర్ అంబేద్కర్ పట్ల పెరుగుతున్న అగౌరవ సంఘటనలపై చర్చించడానికి కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి రణదీప్ సింగ్ సూర్జేవాలా సోమవారం మోషన్ నోటీసును సమర్పించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం, సమానత్వ సూత్రాలను అణగదొక్కేందుకు ఉద్దేశపూర్వక ప్రయత్నం జరుగుతోందని తన నోటీసులో పేర్కొన్నారు. అయితే జీవో అవర్ ప్రారంభించే



ముందు ధన్ ఖర్ మాట్లాడుతూ, రూల్ 267 కింద తొమ్మిది నోటీసులు వచ్చాయని, అయితే ఈ నోటీసులు మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని, వాటిని తిరస్కరిస్తున్నట్లు ధనకర్ తెలిపారు. అనంతరం మహాకుంభ్ తొక్కిసలాట ఘటనపై యుపిలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపిలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

సోనియా గాంధీపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

కాంగ్రెస్ ఎంపి సోనియా గాంధీపై బిజెపి ఎంపిలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై అభ్యంతరకర పదాలు వాడారని ఎంపిలు విమర్శించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు. ‘సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి. అటువంటి వ్యాఖ్యలు పార్లమెంటు సమావేశాల పవిత్రతను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాం’ అని ఎంపిలు పేర్కొన్నారు. ఈ అంశానికి ఉన్న తీవ్రత దృష్ట్యా.. వీటిని పరిగణనలోకి తీసుకొని సోనియా గాంధీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ కుల గణనపై షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లోనూ చంద్రబాబు ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ కుల గణన చారిత్రాత్మకమని ఆమె అభివర్ణించారు. ఈ మేరకు ‘ఎక్స్’ వేదికగా ఆమె ఒక ట్వీట్ చేశారు. “తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ గారి దూరదృష్టికి ఇదొక నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు, అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయానికి గురిచేసింది” అని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నామని, మన రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టాలని ఆమె కోరారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్యను తేల్చాల్సి ఉందన్నారు. కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలన్నారు. మనం ఎంత మంది ఉన్నామో మనకంత దక్కాలి అన్నట్లుగా%ౌ% రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో ఎవరి వాటా వారికి దక్కాలన్నారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా, బీజేపీ దత్తపుత్రుడు,

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కి పెట్టారని ఆమె ఆరోపించారు. సర్వే వివరాలు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారని, బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారని ఆమె విమర్శించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే, రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పుదారి పట్టిస్తోందన్నారు. ఇక్కడ చంద్రబాబు బీజేపీ ఉచ్చులో పడవద్దని, వెంటనే కులగణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# రాజస్థాన్‌లోనూ మతమార్పిడి నిరోధక బిల్లు

జైపూర్ : అమృత్ తెలంగాణ:రాజస్థాన్‌లోనూ మత మార్పిడులను నిరోధించే బిల్లును తీసుకొచ్చారు. సోమవారం అంసెబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాజస్థాన్ చట్టవిరుద్ధ మతమార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025) ను మంగళవారం అసెంబ్లీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గజేంద్ర సింగ్ ఖింవ్సార్ ప్రవేశపెట్టారు. గతేడాది అంటే 2024 నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను కేబినెట్ ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకున్నవారు దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలుపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తుంది. ఒకవేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత



మార్పిడులకు ప్రోత్సహిస్తే.. రెండు నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బిజెపి చేస్తున్న ప్రచారంలో ఇది భాగమని విమర్శించింది. కాగా, ఇప్పటికే కొన్ని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మత మార్పడి నిరోధక బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి శ్వేతా పత్రాన్ని విడుదల చేసి పోటీలో నిలవాలి........

### చాకటి లస్మన్న, పట్టభద్రుల సంఘము నిర్మల్ జిల్లా నాయకులు. డిమాండ్.



పట్టభద్రుల సంఘం జిల్లా నాయకులు చాకటి లక్ష్మన్న మాట్లాడుతున్న దృశ్యం

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో పత్రికల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఎంతమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించారో శ్వేత పత్రంను విడుదల చేసి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఎమ్మెల్సీ గా పోటీ చేయాలని పట్టభద్రుల సంఘము నిర్మల్ జిల్లా నాయకులు చాకటి లస్మన్న ,సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మంది తల్లిదండ్రుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేసి డబ్బు సంపాదన ధ్యేయంగా విద్య సంస్థలను స్థాపించిన నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ అధిష్టానం ఎలా ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చిందో చెప్పవలసిన బాధ్యత కాంగ్రెస్ అధిష్టానం పైన ఉందని ఆయన అన్నారు. ఒక్క పక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి సారి చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ మాత్రం కార్పొరేట్ విద్య సంస్థల అధిపతి అయిన నరేందర్ రెడ్డి కి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

# నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 52 ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ




దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్

అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా న్యూస్ నిర్మల్ : నిర్మల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 52 ఉద్యోగాలకు సంబంధించి నవంబర్ నెలలో దుర్గం ఏజెన్సీ ద్వారా ఉద్యోగ నియామకం ప్రకటన కు ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే సంబందించిన జాబితాను నిర్మల్ జిల్లా వైద్య కళాశాల నోటీసు బోర్డుపై అందుబాటులో ఉంచడం జరుగుతుందని, అదేవిధంగా అధికారిక వెబ్ సైట్ nirmal.nic.in లోనూ ఈనెల 5వ తేదీ నుండి జాబితా అందుబాటులో ఉ ంటుందని దుర్గం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ అధ్యక్షులు దుర్గం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 52 ఉద్యోగాలకు గానూ గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబందించిన అభ్యంతరాలను మాత్రమే నిర్మల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 05.02.2025 నుండి 08.02.2025 వరకు అన్ని పనిదినాలలో ఉదయం 10:00 గంటల నుండి 04:30వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించి సహకరించాలని కోరారు.

# SJWHRC ఆర్గనైజేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్....

## ఆవిష్కరించిన బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్, -

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలో మంగళవారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ను భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్, ఆవిష్కరించి, SJWHRC ప్రతినిధులు చేస్తున్న సేవలు, ప్రజలలో చైతన్యం తీసుకోవచ్చే కార్యక్రమాలు, విద్యార్థులలో మాదొక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏఎస్పి, అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి, నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్, భైంసా వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.





### అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

అమృత్ తెలంగాణ. మెదడు మొద్దుబారుతుంది
నే చదివిన చదువు యాడికోయిందో యాదికొస్తలేదు
ఎన్కట మాయమ్మా సెప్తుండే
ఏదైన ఎక్కువైతే ఎటకారమైతదని
సదివిందేమొ పెద్దసదువు
నిజాన్ని నమ్మకపోతి
సదువు సక్కగ లేన్నాడే
మెదడుమంచిగుండె
గియాల్నే గతి తప్పింది
ప్రకృతి నేర్పిన పాఠం పక్కనెట్టి
చాదస్తం కాస్త గుడ్డిగా నమ్మిన
గా మాయదారి కర్నరోగమంట
నే నమ్మింది నిజం గాదని సూపెట్టెమరి
సూది ముందు తప్ప సుద్దులు పంజేయవని
ఆకాశం ల కెల్లీ ప్రాణం లేని పక్షిని పంపినా రేపటి సంది
జరిగే సంగతి సెప్పిన
మాయదారోల్లుసెప్పె అబ్బద్దాల నే ఆచరించబట్టి మరి
నోరులేని పిచ్చుక కున్న బుద్ధైనా ఉంటే బాగండేమొ
నా చాదస్తం కొంతైనా తగ్గుతుండే
ఏది నిజమొ అబద్దమొ
నా మెదల్లకు ఎక్కుతుండే మరి
నా పక్కోడేమొ నిజం నమ్మి
నింగిలో నిర్ణయాలు చేస్తుంటే
నేనేమొ నీటిమీద రాతలు గాల్లో గీతలు గీయవట్టి మరి
ఎప్పుడూ మారునో ఏమొ నా బుద్ధి మరి.
అమృత తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

# బిజెపి ప్రభుత్వం ఎస్సీలను మోసం చేస్తుంది




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బిజెపి ప్రభుత్వం ఎస్సీలను మోసం చేస్తుందని పార్లమెంటు ద్వారా 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ చేస్తే మాకు అభ్యంతరము లేదని మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మందకృష్ణ లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు మోడీ అమిత్ షా పై కొట్టుమనిడిమాండ్ చేస్తున్నాం సుప్రీంకోర్టు కేవలం మోడీ సర్కులేషన్ అనుసరించినట్లుగా ఉంది అని ఆరోపిస్తున్నాం రిజర్వేషన్ వ్యవస్థ వచ్చింది అప్పుడు ఉన్న ఎస్సీ లపై వివక్షత అంటరానితనం పోవాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీలను అందరినీ ఒకే విధంగా పొందుపరిచి రిజర్వేషన్లను తీసుకురావడం జరిగినది కానీ ఇప్పుడు ఉన్న బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ ఆర్థిక వ్యత్యాసాలను పరిగణలోకి ఈ ప్రభుత్వాలుతీసుకొని ఈ విషయం రాజ్యాంగానికి పూర్తి విరుద్ధం కావాలని ఈ ప్రభుత్వం ఎస్సీలను విడదీయటానికి కుట్ర చేస్తున్నదని దీనిని దళిత బహుజన వర్గాలు వ్యతిరేకించాలని కోరుతున్నాం ఈ ప్రభుత్వాలు మాలలపైన వివక్షత చూపుతోందని ఆరోపిస్తున్నాం మీడియా సమావేశంలో పాల్గొన్న మేకల మల్లన్న జిల్లా గౌరవ అధ్యక్షులు మరియు సింగరి అశోక్ పాశంరాఘవేంద్ర గడుగు గంగన్న మేదరి స్వామి పోశెట్టి అర్జున్ పతి హర ప్రభాకర్ బోన్ల భూమన్న అదేకారి రాములు అయిత పోచన్న నిమ్మల పోశెట్టి దౌడీవార్ పోశెట్టి పాల్గొన్నారు

# గుండెపోటుతో జన్నారం అదనపు ఎస్సై మృతి, పార్థీవదేహానికి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూర్: జన్నారం మండల అదనపు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీ నాయక్ గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఉట్నూర్ మండల కేంద్రంలో కుటుంభ సభ్యులు అంత్యక్రియలు నిర్వహిచారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క వారి నివాసనికి వెళ్లి పార్థీవదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలతో కలుపుగోలుగా వుండే తానాజీ నాయక్ మరణం బాధాకరమని సుగుణక్క పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఆర్ఐ, నీ సన్మానించిన తెంబుర్ని గ్రామస్తులు గణతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు,




ఆర్ఐ వేణుగోపాల్ ను శాలువాతో సన్మానిస్తున్న టెంబుర్ని గ్రామస్తులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్నటువంటి వేణుగోపాల్, ని మంగళవారం టింబుర్ని గ్రామస్తులు సన్మానించారు గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు స్వీకరించిన ఆర్ఐ.ని మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్. శ్రీనివాస్, గ్రామస్తులు మధు సుధన్, మహేష్, ప్రశాంత్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ పోలీస్....... మీ పోలీస్.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ నేతృత్వంలో లో బైంసాలు నరసింహస్వామి, హనుమాన్, సంతోషిమాత, బాలాజీ దేవాలయాల్లో మరియు హిమ వైన్స్ షాపు దొంగతనం కేసుల్లో నిందితుని అరెస్టు. గత కొన్ని రోజులుగా బైంసా పట్టణంలో వరస దేవాలయాల్లో దొంగతనాలు పాల్పడిన ఒక దొంగను ఈరోజు తెల్లవారుజామున సుమారు 01:00 గంటలకు బైంసా క్రైమ్ పోలీసులు అత్యంత చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడు విజయ్ షిండే ఏ అశోక్ ను పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ దొంగతనంలో సుమారు మూడు కిలోల 150 గ్రాముల వెండి సొత్తుని మరియు మూడు మాసాల బంగారాన్ని పోలీసు వారు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానికి షర్మిల, ఐ.పి.ఎస్. గారు, మాట్లాడుతూ ప్రజలు తమ తమ ప్రార్థనా స్థలాలు, వ్యాపార సముదాయాలు మరియు నివాసాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి వల్ల నేరాలను అదుపు చేయవచ్చని నెరస్థులను కనిపెట్టడంలో సహాయకారిగా ఉంటుందని తెలిపినారు. బైంసా పట్టణములో దొంగతనాలు నివారించడానికి పెట్రోలింగ్ వ్యవస్థని బలోపేతం చేయటం జరిగిందని, జిల్లా పోలీస సిబ్బంది రాత్రింబగళ్లు ప్రజలను మరియు వారి ఆస్తులను రక్షించడానికి నిరంతారం అలర్ట్ ఉన్నారు. భైంసా పట్టణము కమ్యూనల్ పరంగా చాలా సెన్సిటివ్ ప్రాంతం, తరచుగా జరుగుతున్న ఇట్టి దేవాలయ దొంగతనములు పట్టణములో ఒక అభద్రత వాతావరణాన్ని సృష్టించినాయి. ఇట్టి 04 సంఛలవాత్మక దేవాలయ దొంగతనములను తక్కువ కాలములో చేదించి పట్టుకోవడం వలన అన్ని అనుమానాలకు చెక్ పెట్టినట్టయ్యింది. ఇట్టి సంచలనం సృష్టించిన దొంగతనం కేసులను తక్కువ సమయములో చెదించి కరడుగట్టిన విజయ్ పిండే అనే అలవాటు పడిన దొంగని పట్టుకోవటంలో ఎప్పటికప్పుడు తగు సలహాలు సూచనలు ఇచ్చిన భైంసా సబ్ డివిజన్ ఏ ఎస్పీ అవినాష్ కుమార్, ఐ.పి.ఎస్. గారిని, ఆధునిక సాంకేతికత మరియు సిసి కెమెరాల సహాయముతో ఇన్ఫర్మేషన్ ను సేకరించి నిందితుడిని పట్టుకోవడములో మరియు చోరి పొత్తును రికవరీ చేయడములో చాకచక్యంగా వ్యవహరించిన భైంసా టౌన్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్. ఎస్.ఐ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీ.పీ.లు ప్రమోద్, హరిబాబు, అంబదాస్, సుభాష్, శివరాజ్, శరత్ చంద్ర, డబ్ల్యూ.పీ.సీ.లు అనిత, సంగీత మరియు హోమ్ గార్డ్ గంగారావ్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐ.పీ.ఏస్. గారు అభినందించారు.

# నర్సాపూర్ జి ఉన్నత పాఠశాలలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి కీచకుల పై పోక్సో కేసు నమోదు చేయాలి




### కీచక ఉపాధ్యాయులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలి కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఆర్టీఐ కార్యకర్త సయ్యద్ కలీమ్,

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే దానిపై ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసి సస్పెండ్ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ కూడా జరిపించాలని డిమాండ్ చేశారు అతనికి సహకరించిన వారి పై కూడా చర్యలు తీసుకోవాలని ఈరోజు జిల్లా కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు విద్యార్థినులకు భరోసాగా ప్రతి ప్రభుత్వ బడి తో పాటు ప్రైవేటు బడులలో కూడా కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు

## నార్నూర్ మండలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం లో బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ యూనిట్, ప్రసూతి వార్డు లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.






### మంగళవారం నార్నూర్ లోని 30 పడకల సామజిక అరోగ్య కేంద్రం లో బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ యూనీట్ , ప్రసూతి వార్డు, లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మంగళవారం నార్నూర్ మండలం లోని CHC ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రక్త నిల్వ యూనిట్ గదిని సందర్శించి పరికరాలను పరిశీలించి అవసరమైన సిబ్బందిని త్వరగా నియమించి ప్రారంభించాలని ఆన్నారు.అనంతరం ప్రసూతి వార్డు, స్కానింగ్, టాయిలెట్స్ లను పరిశీలించి నార్మల్ డెలివరీ ల పై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి ,

టాయిలెట్స్ రోజూ శుభ్రం చేయాలనీ, ఎక్కడైనా డ్యామేజ్ అయితే మరమ్మత్తులు చేయించాలని ఆన్నారు.





నార్నూరు మండలం ఖైర్ దాట్వా గ్రామం లో మంగళవారం గిరిజన మొవా లడ్డు తయారీ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా




## ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నోడల్ అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 16809 మంది పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లు, 1944 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 31 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఓటు వేసేటప్పుడు పాటించవలసిన నియమాలపై ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, నమూనా ఓటింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నోడల్ అధికారులందరికి వారు నిర్వహించే విధులను వివరించారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, పోలింగ్ కేంద్రాల్లో గల వసతులను ధ్రువీకరించి, అవసరమైన చోట తగు వసతులను కల్పించాలన్నారు. ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న ప్రతి ఒక్క ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు వచ్చే ఓటింగ్ సామాగ్రిని భద్రపరిచేందుకై తగు ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు వినియోగ విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగేలా విస్తృతంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 27వ తేదీన పోలింగ్, 10 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిపారు.

అభ్యర్థుల ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఏఆర్వో, పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అన్ని పార్టీలు తప్పనిసరి పాటించాలన్నారు. త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయబోయే వారి కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు గోవింద్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, సందీప్, దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గాజుల రవి గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణా చర్యలను ప్రోత్సహించడం, ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం అని తెలిపారు. మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. ప్రజల నిత్య జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం మెరుగైన ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అన్నారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని నయం చేసుకోవచ్చు తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయని సరైన చికిత్స ద్వారా క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, ఆరోగ్య సంరక్షణ పథకాలు ప్రవేశపెట్టిందని, ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి సూచించారు.

అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందిస్తున్న చికిత్సలకు కలెక్టర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. చికిత్సల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి సంబంధించిన ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రోగనిర్ధారణ గది, మందుల గది, బయటి రోగుల, లోపలి రోగుల విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మెరుగైన పారిశుద్ధ్యన్ని నిర్వహించాలని, వైద్యులందరూ రోగుల పట్ల సేవా దృక్పథంతో ఉండి చికిత్సలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి, నివారణ, చికిత్సలు తదితర అంశాలపై వైద్యులు వివరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ఆ మల్లేష్, ఎం పి డి ఓ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పచ్చదనం పెంపొందేలా మొక్కలు నాటాలి.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ వనమహోత్సవంలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహోత్సవం-2025, కార్యక్రమ కార్యచరణ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లక్ష్యం 69 లక్షల 55వేల 300 మొక్కలు నాటే ప్రణాళికలను రూపొందించడం జరిగిందని తెలిపారు. శాఖల వారీగా వనంహోత్సవ లక్ష్యాల కార్యాచరణలను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వసతిగృహాలు, దేవాలయాలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, నీటిపారుదల, అటవీ, భూములు వంటి ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీల్లో మొక్కలు నాటేందుకు అనువైన ఖాళీ స్థలాలను గుర్తించాలని సూచించారు. అటవీ, పంచాయతీ, డి ఆర్ డి ఓల ఆధ్వర్యంలో నర్సరీలలో అవసరమైన మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ శాఖ అధికారి నాగిని భాను, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నాయకున్ని గెలిపించాలి



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలోని శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు వై.అశోక్ కుమార్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీఎస్.యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో టీఎస్.యుటీఎఫ్, టిపిటీఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మేధావి వర్గమైన ఉపాధ్యాయులు ప్రాతినిధ్యం వహించాల్సిన శాసనమండలిలోకి కార్పొరేట్ వ్యాపారులు, రియల్ ఎస్టేట్ దళారులు ప్రవేశించడం వల్ల విద్యారంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నదన్నారు. కావున ఈ శాసనమండలి ఎన్నికల్లో కరీంనగర్ - ఆదిలాబాద్ -మెదక్- నిజామాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న కార్పొరేట్ వ్యాపారులను, రియల్ ఎస్టేట్ దళారులను ఓడించి, ఉద్యమాలతో అనునిత్యం ఉపాధ్యాయులు, విద్యారంగం అభివృద్ధికి పాటుపడే అభ్యుదయ ఆలోచనలు, ఆచరణ కలిగిన సామాన్యుడు అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమావేశంల టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె కిష్టన్న, ప్రధాన కార్యదర్శి వి అశోక్, జిల్లా కార్యదర్శి గౌస్ మొహియుద్దీన్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రామేశ్వర్, నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన




ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం సఖి కేంద్రం, మహిళ సాధికారత విభాగం వారి ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా అతీక్ బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సైకో సోషల్ సఖీ కౌన్సిలర్ లావణ్య మహిళల చట్టాల పై అవగాహన కల్పించగా, లీగల్ కౌన్సిలర్ సంఘమిత్ర విద్యార్థులకు సమాజంలో జరిగే సైబర్ నేరాల గురించి తెలియజేసారు. అలాగే కేస్ వర్కర్ నాగమణి స్త్రీలకు సంబంధించిన చట్టాలను హెల్ప్ లైన్ సెంటర్ గురించి వివరించారు. చట్టలపైన ప్రతి ఒక్కరిమి అవగాహన ఉండాలని. సూచించారు. సమాజంలో తమకేమైన ఇబ్బందులు ఎదురైతే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఉమెన్స్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ టి.స్వప్న, రేఖ, పృథ్వి, గోపాల్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు : మంత్రి సవిత

కడప :అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 4. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్నారు. మంగళవారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 37 వ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, అలాగే ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు క్రమశిక్షణ కు మారుపేరుగా ఉందని అన్నారు. క్రీడలవల్ల ప్రతిభా పాటవాలు, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజం అని ఎప్పుడు పాజిటివ్ గా ఉండాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భావితరాల భవిష్యత్ కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునాది రాళ్లు వేస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ ఆలోచన తో రేపటి కొరకు ముందుకు వెళ్తున్నారన్నారు. మనందరికోసం ఎంతో కష్ట పడుతున్నారని అన్నారు. విద్య, క్రీడల తోపాటు టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించాలో అంతే ఉపయోగించాలని అన్నారు. లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. తలిదండ్రులు మీ కోసం ఎంతో అహర్నిశలు కష్ట పడతారని వారి కష్టం మరచి గర్వించేలా కష్టపడి చదవాలని అన్నారు. అన్ని రంగాలలో ముందుండాలని, అలాగే బాలికలు కూడా బాలుర తో పాటు ముందుడాలని అన్నారు.

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు నందు 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడలు మన జీవితంలో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. అన్ని అంశాల్లో చురుగ్గా ఉంటామని, క్రీడల వల్ల నాయకత్వపు లక్షణాలు, ఆలోచనలు వస్తాయని, ఉన్నతస్థాయి ఎదుగుదలకు దోహద పడతాయన్నారు. ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో ఉన్నారని అన్నారు. 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో మార్చిపాస్ట్ ఎంతో అద్భుతంగా చేశారని అన్నారు. ఎంతో మంది మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు కడప నగరంలో ట్రాఫిక్, ట్రాన్స్పోర్ట్, స్వచ్ఛంద్రప్రదేశ్ తదితర ఎన్నో కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అభినందనలు తెలిపారు.

తొలుత మంత్రివర్యులు 37వ క్రీడా దినోత్సవ వేడుకల మార్చిపాస్ట్ వందనం స్వీకరించారు. 37వ క్రీడా దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించారు. మంత్రివర్యులు 37వ క్రీడా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో షంషుద్దీన్, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు డైరెక్టర్ ఎం.వివేకానందరెడ్డి, ప్రిన్సిపల్ పి. హరి కృష్ణ, ఇంచార్జి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



### కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం

కడప : జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసహాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైన చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైన సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.

### త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు..

త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సహాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు.

# హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విజయనగరం:అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి4.విజయనగరం పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ విద్యార్థినుల హాస్టల్3 నందు ఫుట్ పాయిజన్ జరిగింది. దీనివలన 20 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై.ప్రభుత్వ హాస్పిటల్ నందు ఐసియూ లో జాయిన్ అయ్యారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ బృందం పరామర్శించింది. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. రాము, సిహెచ్ వెంకటేశ్ లు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్లో పరిస్థితి రాను రాను అగమ్య గోచరంగా తయారవుతుందని విమర్శించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, హాస్టల్ వార్డెన్ ల నిర్లక్ష్యం కలగలిసి విద్యార్థులను ప్రాణాపాయ స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. గత వారం రోజులుగా ఎస్ఎఫ్ఐ బృందం, విద్యార్థులు హాస్టల్ వార్డెన్ కి ఎంత మొరపెట్టుకుంటున్నా ఫుడ్ మార్చకపోవడంతో నిన్నటి రాత్రి విద్యార్థులకు పెట్టిన ఆహారం వికటించడంతో దాదాపుగా 20 మంది విద్యార్థులు హాస్పిటల్లో జాయిన్ అయ్యారని తెలిపారు. వీరి పరిస్థితి క్షీణించడంతో జనరల్ వార్డు నుంచి ఐసీయూ లోకి మార్చారని తెలిపారు. ఇంతటి పరిస్థితి జరుగుతున్న ఇప్పటివరకు హాస్టల్



సంక్షేమ అధికారిని విద్యార్థులని పరామర్శించకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. సాంఘిక సంక్షేమ డిపార్ట్మెంట్ కూడా కనీసం స్పందన లేకపోవడం చూస్తుంటే అధికారులు రాజకీయ నాయకుల ప్రదక్షిణలే తప్ప విద్యార్థుల బాధలు పట్టనట్టు కనబడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకుల ప్రదక్షిణలు మాని

విద్యార్థుల సమస్యలు పట్టించుకోవాలని తక్షణమే డిడి హాస్పిటల్లో ఉన్న విద్యార్థులని పరామర్శించి వారికి మెరుగైన సౌకర్యం అందించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంతటి ఘోరానికి కారణమైన వార్డెన్ రాధామనిపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో డి డీ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తామని దానికి జిల్లా విద్యా యంత్రాంగం, సాంఘిక సంక్షేమ శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

అనంతరం హాస్పిటల్లో ఉన్న విద్యార్థులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా వారిని పరామర్శించలేదని కనీసం ఉన్నామ లేక పోయామా అన్న విషయం కూడా వారికి లేకుండా పోయిందని ఆవేదన వెల్లిబుచ్చారు. తల్లిదండ్రులు చదువు కోసం మమ్మల్ని హాస్టల్లో ఉంచితే ప్రభుత్వాలు కనీసం వారి విధులు మరిచి ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బోల్తాపడ్డ ఆటో - చిన్నారి చేతికి తీవ్రగాయాలు

అచ్చంపేట (గుంటూరు) :అమృత్ తెలంగాణ:ఫిబ్రవరి 4. ట్రాక్టర్‌ను ఆటో ఢీకొట్టి బోల్తాపడటంతో చిన్నారి చేతికి తీవ్రగాయాలైన ఘటన మంగళవారం గుంటూరు జిల్లాలో జరిగింది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం తాడువాయి నుండి తాళ్ళచెరువు ఆర్ సి ఎం పాఠశాలకు 8 మంది విద్యార్థులు ఆటోలో వస్తుంటారు. రోజులాగానే ఈరోజు కూడా పాఠశాలకు వెళ్లే సమయంలో తాళ్ళచెరువు పంట పొలాల వెళ్లే రోడ్డు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న గొర్రు అమర్చి ఉన్న ట్రాక్టర్ ను ఆటో ఢీకొట్టడంతో పక్కన ఉన్న పొలాల కందకాల్లో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మూడో తరగతి విద్యార్థిని కోపూరు అనన్య చేతికి తీవ్రంగా గాయమైంది. బాలికను తల్లిదండ్రులు ప్రసాద్, సంధ్య తీసుకొని సత్తనపల్లి ఆసుపత్రికి



వెళ్లారు. గౌతమ్, దీపిక, అక్కి, మిల్కీ, హాని, దీవెనలకు స్వల్ప గాయాలు కావడంతో వారంతా ప్రైవేట్ పాఠశాలలో చికిత్స పొందుతున్నారు.





# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# శివ కార్తికేయన్ ఈ రేంజ్ కు వస్తాడనుకోలేదు: రెజీనా



ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాంద్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాంద్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది. అమ్మడు తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినా అవేమీ తనకు స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. రెజీనా తెలుగులో ఆఖరిగా కనిపించిన సినిమా నేనే నా. ఆ సినిమా తర్వాత రెజీనా మరో తెలుగు సినిమాలో కనిపించింది లేదు. టాలీవుడ్ లో అవకాశాలు రాకపోవడంతో అమ్మడు కోలీవుడ్‌కు షిఫ్ట్ అయిపోయింది. అక్కడ వరుస అవకాశాలందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది రెజీనా. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెజీనా అజిత్ తో కలిసి విడాముయార్చిలో స్క్రీన్ షేర్ చేసుకుంది అజిత్ కుమార్, త్రిష హీరో హీరోయిన్లుగా నటించిన విడాముయార్చి సినిమాలో అర్జున్ కీలక పాత్ర పోషించారు. అర్జున్‌కు జోడీగా రెజీనా కనిపించనున్నట్టు తెలుస్తోంది. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన విడాముయార్చి ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో రెజీనా చాలా చురుగ్గా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శివ కార్తికేయన్ ఇంత పెద్ద హీరో అవుతాడని తాను అసలు అనుకోలేదని, తాను, శివ కలిసి కేడి బిల్లా కిల్లాడీ రంగా సినిమా చేసినట్టు, ఆ సినిమా రిలీజై 12 ఏళ్లవుతుందని రెజీనా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. శివ కార్తికేయన్ ఆ సినిమా టైమ్ లో ఎలా ఉన్నారో ఇప్పటికీ అలానే ఉన్నారని, ఆయనలో ఎలాంటి మార్పు లేదని, అలాంటప్పుడు ఆయన ఈ స్థాయి హీరో ఎలా అయ్యాడనేది తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, సినీ ఇండస్ట్రీలో అదంతా చాలా కష్టమని ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన శివ కార్తికేయన్ మనిషిగా మాత్రం ఏం మారలేదని ఆయన చాలా గొప్పోడని రెజీనా ఈ సందర్భంగా తెలిపింది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్ స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందించింది. ప్రముఖ నటుడు ప్రతీక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతీక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.



నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com